క్లుప్తంగా

నేటి నుంచి ఆరాధనోత్సవాలు

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మ గూడూరులో రెండు రోజుల పాటు వీరబ్రహ్మేంద్రస్వామి 20వ ఆరాధన మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహిస్తారని, అలాగే తాళాల భజన కార్యక్రమం, శనివారం రాత్రి సానవల చిన్నమ్మ కథ నాటకం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులకు రెండు రోజుల పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.

నిత్యావసర సరుకులు వితరణ



దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మహేష్‌బాబు కుటుంబ సభ్యులు

పులివెందుల టౌన్ : స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల భవనంలో గురువారం దివ్యాంగులకు నిత్యావసర సరుకులను వితరణగా అందజేశారు. పట్టణంలోని ఏకాశి మహేష్‌బాబు కుమారుడు ఇషాంత్ లలతాక్షర్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అమ్మసేవాసమితి అధ్యక్షులు పూల రమేష్‌బాబు, వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీ వాసవీ కన్యకాంబ జయంతి

కడప కల్చరల్ : ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి జయంతి ఉత్సవం శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వహించనున్నట్లు శ్రీ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు కన్యకలకు మంగళ స్నానం, వాసవీ మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వాసవీ మాత వ్రతం నిర్వహిస్తారు. 18న ఉదయం 6 గంటలకు 102 మంది కన్యకలు క్షీర కలశాలతో పాండురంగస్వామి ఆలయం వద్దనుంచి ఊరేగింపుగా అమ్మవారిశాలకు చేరుకుని ఆ కలశాలలోని క్షీరంతో అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8.30 గంటలకు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, 10.30 గంటలకు శ్రీ వాసవీ హోమం, పూర్ణాహుతి, మధ్యాహ్నం 1.00 గంటలకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు అమ్మవారిని పూల పల్లకీలో కొలువుదీర్చి మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. 19న ఉదయం 7 గంటలకు పేదలకు అన్నదానం నిర్వహిస్తారు.

ఆర్థికసాయం

కడప కల్చరల్ : కడప నగరానికి చెందిన బాసట స్వచ్ఛంద సేవా సంస్థ గురువారం పేద విద్యార్థుల చదువుకు ఆర్థికసాయం అందజేసింది. కడప, కోడూరుకు చెందిన ప్రణవి, మాధవి తిరుపతి, పుత్తూరు ఇంజనీరింగ్ కళాశాలల్లో 3, 4 సంవత్సరాలు బీటెక్ చదువుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువుకు ఆటంకం ఏర్పడిన సందర్భంలో కడపకు చెందిన బాసట సంస్థ సభ్యులు డీఏ కార్తీక్ రెడ్డి, వారి మిత్రులు ప్రణవికి రూ. 15 వేలు, మాధవికి రూ. 20 వేలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బాసట అధ్యక్షులు ఎం. బాలాజీ రావు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సులు

మైదుకూరు : మైదుకూరు ఆర్టీసీ డిపో నుంచి బ్రహ్మంగారిమఠానికి పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. మైదుకూరు నుంచి వనిపెంట, మిట్టమానుపల్లె మీదుగా 7 బస్సులు, మైదుకూరు నుంచి మల్లేపల్లె మీదుగా 15 బస్సులను నడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం నుంచి జ్యోతి క్షేత్రానికి 2 ప్రత్యేక బస్సులను ఈనెల 19వ తేదీ వరకు నడుపుతామని తెలిపారు.

బద్వేలు అర్బన్ : బ్రహ్మంగారిమఠంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు జరగనున్న శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆరాధన గురుపూజోత్సవాలకు బద్వేలు ఆర్టీసీ డిపో నుంచి 12 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ఆర్టీసీ డీఎం జె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

గొడవపడితే జైలుకు పంపుతాం

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ, రూరల్ మండలంలో ఎవరైనా గొడవపడితే వెంటనే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ హెచ్చరించారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ గొడవల నేపథ్యంలో గురువారం అర్బన్ సీఐ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలు, రాజకీయ పార్టీల వారు ఎవరైనా సరే, ఎంతటి వారైనా గొడవలు పెట్టుకొని కొట్టుకుంటే అలాంటి వారిపై హత్యాయత్నం వంటి నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి వెంటనే రిమాండ్‌కి తరలించి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రౌడీ షీట్స్ ఓపెన్ చేసి పట్టణ, మండల, జిల్లా బహిష్కరణ చేస్తామని పేర్కొన్నారు. మైదుకూరు మున్సిపాలిటీ, రూరల్ మండలంలోని ప్రజలు ఎవరూ గొడవలు పెట్టుకోవద్దని, ఏదైనా సమస్యలుంటే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోండి



గంగవరంలో విత్తనాల పంపిణీని పరిశీలిస్తున్న ఏడీఏ నరసింహారెడ్డి



అనిమెల రైతు భరోసా కేంద్రంలో జీలుగలు పంపిణీ చేస్తున్న ఏఓ శ్యామ్‌బాబు

కమలాపురం : కమలాపురం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేసే రైతులు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలో జరుగుతున్న సబ్సిడీ పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను పంపిణీని ఆయన గురువారం పరిశీలించి మాట్లాడారు. కమలాపురం వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని కమలాపురం మండలానికి 50 క్వింటాళ్ల జీలుగలు, 4 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు, వల్లూరు మండలానికి 150 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు, వీరపునాయునిపల్లె మండలానికి 20 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు, 4 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలు, ఎర్రగుంట్ల మండలానికి 35 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు మంజూరయ్యాయని తెలిపారు. అవసరమైన రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రానికి మీ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌లను తీసుకెళ్లి బయోమెట్రిక్ ద్వారా విత్తనాలను పొందాలన్నారు. జీలుగలు క్వింటాల్ పూర్తి ధర రూ.8800 కాగా 50 శాతం సబ్సిడీ పోనూ రూ.4400 చెల్లించి విత్తనాలను పొందవచ్చని తెలిపారు. ఎకరాకు ఒక 10 కిలోల బ్యాగు చొప్పున ఒక్కో రైతుకు గరిష్టంగా 5 ఎకరాలకు 5 బ్యాగులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పిల్లిపెసర విత్తనాలు క్వింటాల్ ధర రూ .13,400 కాగా 50 శాతం ప్రభుత్వ సబ్సిడీ పోనూ రైతులు రూ.6,700 చెల్లించి పొందవచ్చునన్నారు. ఎకరానికి ఒక 8 కిలోల బ్యాగు చొప్పున ఒక రైతుకు గరిష్టంగా 5 ఎకరాలకు 5 బ్యాగులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జీలుగలు సాగు చేయడం వలన నేల యొక్క సేంద్రీయ కార్బనం పెరుగుతుందని తెలిపారు. నేలకు నత్రజని, భాస్వరం, పొటాష్ మరియు సూక్ష్మ పోషకాలను అందచేయడం జరుగుతుందన్నారు. నేల గుల్లబారి మురుగు నీరు పోవడానికి దోహదపడుతుందని తెలిపారు. చౌడు భూములలో సాగు చేయడం వలన చౌడు విరిగిపోతుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ దస్తగిరి, వీఏఏ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

50 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

వీరపునాయునిపల్లె : మండలంలో వరి పంట సాగు చేసే రైతులకు 50 శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్యామ్‌బాబు తెలిపారు. గురువారం అనిమెల రైతు భరోసా కేంద్రంలో విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలానికి 20 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు మరియు 4 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలు మంజూరైనట్లు తెలిపారు. అనిమెల, యు.రాజుపాలెం రైతు భరోసా కేంద్రాల పరిధిలో వరిపంట సాగు చేయు రైతులు వ్యవసాయ సిబ్బందితో సంప్రదించాలన్నారు. ఇత్తనం కావాల్సిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డుతో పాటు మొబైల్ పోను తీసుకెళ్లి బయోమెట్రిక్ ద్వారా విత్తనాన్ని పొందవచ్చని తెలిపారు.

చెన్నూరులో..

చెన్నూరు : మండలంలో ఖరీఫ్ 2024 సీజన్‌కుగాను జీలుగ 150 క్వింటాళ్లు, 20 క్వింటాళ్లు జనుము, విత్తనాలు 50 శాతం సబ్సిడీపై రైతులకు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి కె.శ్రీదేవి తెలిపారు. రైతులు, రైతు భరోసా కేంద్రాల్లో తమ వద్ద ఉన్న పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ నెంబర్ తీసుకుని తమ పేర్లు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు రైతు భరోసా కేంద్రాల్లో అవకాశం కల్పించామన్నారు. రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

అడ్మిషన్లు ప్రారంభం

కడప ఎడ్యుకేషన్: కడప రిమ్స్‌రోడ్డులోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి బాలబాలికలకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నూర్జహాన్ తెలిపారు. తమ కళాశాలలో సైన్సు, ఆర్ట్స్‌తోపాటు ఒకేషన్(సీఎస్‌సీ) గ్రూపు కూడా ఉన్నట్లు తెలిపారు. ఇంటర్‌లో చేరబోయేవారికి కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి అడ్మిషన్ కోసం అప్లికేషన్స్ ఇస్తామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

నేటి నుంచి తిరునాల

కడప కల్చరల్ : కడప నగరం చిన్నబెస్తవీధిలోని శ్రీ బాల పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నుంచి సోమవారం వరకు జాతర నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 17న ఉదయం 7.00 గంటలకు అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి లలిత సహస్రనామ పఠనం, మహా మంగళ హారతి నిర్వహిస్తారు. 18న ఉదయం 8 గంటలకు అమ్మవారికి చల్లసమర్పణ, రాత్రి 7 గంటల నుంచి సామూహికంగా భక్తులు అమ్మవారికి వడిబియ్యం సమర్పణ ఉంటుంది. 9 గంటల నుంచి అమ్మవారి గ్రామోత్సవం ఉంటుంది. 19న ఉదయం 7 గంటల నుంచి అమ్మవారికి బోనాల సమర్పణ, సాయంత్రం 5 గంటల నుంచి పానకం సమర్పణ నిర్వహిస్తారు. 20న ఉదయం 7 గంటలకు మహానైవేద్యం, రాత్రి 7 గంటలకు పుష్పయాగం నిర్వహిస్తారు.

ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలి



దోమలతో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రశాంత్ వర్ధన్

కడప కోటిరెడ్డిసర్కిల్ : జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని నాగరాజుపేట ప్రాంతంలో డాక్టర్ ప్రశాంత్‌వర్ధన్ బృందం ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా వైద్యులు లావణ్య, నవ్యశ్రీ, రవికుమార్‌రెడ్డి, హసీనా ఖానమ్, సూపర్‌వైజర్లు సుబ్బరాయుడు, రామాంజనమ్మ, ఏఎన్‌ఎంలు నారాయణమ్మ, సుమలత, ఆశా మేరీలు పాల్గొన్నారు.

అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేయాలి

క్షయ వ్యాధిగ్రస్తులతోపాటు గతంలో క్షయ వ్యాధితో బాధపడిన వారు, 60 సంవత్సరాల వయస్సు దాటిన వారు, షుగర్ వ్యాధిగ్రస్తులకు అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేసేలా చూడాలని నాగరాజుపేట అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత తెలిపారు. గురువారం నగరంలోని పిండిమిషన్ వీధి అంగన్వాడీ సెంటర్‌ను ప్రసన్నలత తన వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గురువారం మాత్రమే అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ వేయాలన్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన



వేంపల్లెలో వృద్ధులకు వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్‌ఎంలు



లింగాల : వృద్ధులకు వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు



సింహాద్రిపురం : టీకా వేస్తున్న ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు

వేంపల్లె : క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తాళ్లపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు స్వాతిసాయి తెలిపారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. 18 నుంచి 60 ఏళ్లు పైబడిన వారికి క్షయవ్యాధి రాకుండా వ్యాధి వ్యాప్తి చెందకుండా తగిన సలహాలు, సూచనలు చేశామన్నారు. అలాగే ప్రతి గురువారం అన్ని సచివాలయ పరిధిల్లో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ నిజాముద్దీన్, సీహెచ్‌ఓ వెంకటరత్నం, సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని దిగువ లింగాల అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రాల్లో క్షయ వ్యాధి రాకుండా నివారించేందుకు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యాధికారి కళ్యాణ్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 18 సంవత్సరాలు పైబడిన షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగతాగే అలవాటు ఉన్నవారికి, బీఎంఐ విలువ 18 కంటే తక్కువగా ఉన్నవారికి, గతంలో క్షయవ్యాధికి గురైన వారికి, వారి కుటుంబ సభ్యులకు బీసీజీ టీకా వేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం ఆదిలక్షుమ్మ, ఆశా కార్యకర్తలు శివనారాయణమ్మ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండలంలోని అన్ని పీహెచ్‌సీల పరిధిలోనున్న అంగన్‌వాడీ, ఆరోగ్యకేంద్రాలల్లో క్షయ వ్యాధి రాకుండా నివారించేందుకు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ టీకాను టీబీ నిర్మూళించడానికి మొదటిసారిగా ఎంపీహెచ్‌ఓ సుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, 18 సంవత్సరాలు పైబడిన షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగతాగే అలవాటు ఉన్నవారికి, బీఎంఐ విలువ 18 కంటే తక్కువగా ఉన్నవారికి, గతంలో క్షయవ్యాధికి గురైన వారికి, వారి కుటుంబ సభ్యులకు బీసీజీ టీకా వేస్తామన్నారు. ప్రతి నెలలో నాలుగు గురువారాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిదినంచెర్ల, గురిజాల, పైడిపాలెం, సుంకేసుల అంగన్‌వాడీ కేంద్రంలో హెచ్‌ఎస్ లక్ష్మీదేవి, పీహెచ్‌ఎన్ పద్మావతి పర్యవేక్షణలో ఈ టీకాను స్థానిక ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు వేశారన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవంపై ర్యాలీ



పులివెందుల : ర్యాలీ నిర్వహిస్తున్న సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య, ఆరోగ్య సిబ్బంది



పెద్దపసుపుల గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పులివెందుల రూరల్ : జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వైరస్ ద్వారా సంభవిస్తుందని, ఈ వైరస్ దోమల ద్వారా వ్యాప్తిచెంది డెంగ్యూ జ్వరాన్ని కలుగజేస్తుందన్నారు. గ్రామ ప్రజలకు దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి అవగాహన కల్పించామన్నారు. ఈ వ్యాధి నియంత్రణ మన చేతుల్లో ఉందని, ముఖ్యంగా డెంగ్యూ జ్వరం టైగర్ దోమ లేదా ఏడీస్ ఈజిప్ట్ దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ప్రజలందరు వారంలో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉన్నటువంటి పాత్రలను, తొట్టెలను, పాత టైర్లను, వేస్ట్ ప్లాస్టిక్ గ్లాసుల్లో నీరు నిల్వ లేకుండా చేయడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. నీటి నిల్వల్లో టైగర్ దోమ పెరిగి దాదాపు 400 గుడ్లను పెడుతుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

దోమల నివారణతో డెంగ్యూ దూరం

పెద్దముడియం : దోమల నివారణతో డెంగ్యూను దూరం చేయవచ్చని, ఇందుకోసం ప్రతి ఒక్కరు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని జమ్మలమడుగు డివిజన్ ఉప వైద్యాధికారిణి శాంతికళ తెలిపారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దపసుపుల గ్రామంలో మేడిదిన్నె పీహెచ్‌సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు హుస్సేన్, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచితంగా వడుగులు

కడప కల్చరల్ : అమీన్ ఎడ్యుకేషన్ ట్రస్టు చైర్మన్ కేఏఎస్‌ఎస్ ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో గురువారం దర్గా సమీపంలోని నజ్‌ముల్ అమీన్ పబ్లిక్ స్కూలులో ఉచితంగా వడుగుల (ఖత్నా) కార్యక్రమాన్ని నిర్వహించారు. కడప నగరంతో పాటు సమీప ప్రాంతాల నుంచి కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 58 మంది బాలలకు ఖత్నా నిర్వహించారు.

వడుగులు చేయించుకున్న వారికి వస్త్రాలు, మందులు, నెయ్యి, గోధుమపిండి తదితర వస్తువులను ఉచితంగా అందజేశారు. దర్గా ముజావర్ అమీర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మఠం.. ఉత్సవ శోభితం

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని శ్రీఈశ్వరీదేవి మఠం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీఈశ్వరీదేవికి జేజినాయన అయిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాల సందర్భంగా నూతన శోభ సంతరించుకుంది. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో ధగధగలాడుతోంది. దేవాలయంతోపాటు పరిసరాలను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ప్రాంగణంలో శోభాయమానంగా రంగవల్లులు వేశారు. ఆకట్టుకునేలా ముఖద్వారాన్ని తీర్చిదిద్దారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు కనుల పండువగా నిర్వహిస్తారు. ఉదయం శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రభాతసేవ, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం, రాత్రి నైవేద్యం, మంత్రపుష్ప, నీరాజన తీర్థప్రసాద వినియోగం చేపట్టారు. సాయంత్రం సూక్త పారాయణం, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు చేశారు. మఠాధిపతి శ్రీ వీరశివకుమారస్వామి ఆశీస్సులతో నిర్వహించిన కార్యక్రమాలకు ముత్తలూరు అంజనేయశర్మ, రఘువు వెంకటసుబ్రమణ్యాచార్యులు ఆధ్వర్యం వహించారు. భక్తుల కోసం సౌకర్యాలను ఆలయ ఈఓ బీవీ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు.

బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్

పులివెందుల రూరల్ : బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని నూరుబాషా కార్పొరేషన్ చైర్మన్ రసూల్ అన్నారు. గురువారం భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బీటెక్ రవి మీడియా ముందు మాట్లాడుతూ పథకాల డబ్బులను జగన్ వేయడం లేదని అసత్య ఆరోపణలు చేస్తున్నాడన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీటెక్ రవి చిత్తశుద్ధితో నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, రామాంజనేయులు, సోఫాలవీరా, రత్నం, హనుమంతునాయుడు తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

గోపవరం : మండలం పరిధి గోపవరం గ్రామంలోని వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు బద్వేలు దేవదాయశాఖ ఈవో శివయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 20న అంకురార్పణ, శ్రీకృష్ణఅవతారం, 21న ధ్వజారోహణం, హనుమంతోత్సవం, శ్రీరామఅవతారం, 22న గరుడోత్సవం, మోహినీ అలంకారం, 23న కల్యాణ మహోత్సవం, గజవాహనం, శ్రీకృష్ణఅవతారం, 24న రథోత్సవం, 25న వసంతోత్సవం, అశ్వవాహనం, పగలు శ్రీచక్రస్నానం, రాత్రికి ధ్వజారోహణం కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే 24న శుక్రవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఉంటుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కమలాపురం నియోజకవర్గంలో 84.44 శాతం పోలింగ్

వల్లూరు : సోమవారం జరిగిన ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కలిపి మొత్తం 84.44 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో 9,98,552 మంది పురుషులు, 1,04,284 మంది మహిళలు, 34 మంది థర్డ్ జండర్‌లతో కలిపి 2,04,169 మంది ఓటర్లు వుండగా 83,861 మంది పురుషులు, 88,528 మంది మహిళలు, 12 మంది థర్డ్ జండర్ లతో కలిపి 172401 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలాల వారీగా నమోదైన పోలింగ్ వివరాలు ఇలా వున్నాయి.

కమలాపురం మండలంలో 84.58 శాతం పోలింగ్

సోమవారం జరిగిన ఎన్నికల్లో కమలాపురం మండలంలో 84.58 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 59 పోలింగ్ కేంద్రాలు వుండగా అందులో 19,932 మంది పురుషులు, 21,251 మంది మహిళలు, 17 మంది థర్డ్ జండర్‌లతో కలిపి మొత్తం 41,200 ఓట్లు వున్నాయి. ఇందులో 16,742 మంది పురుషులు, 18,102 మంది మహిళలు, 4 గురు థర్డ్ జండర్‌లతో కలిపి మొత్తం 34848 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని తురకపల్లె పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 98.05 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 411 మంది ఓటర్లకు గానూ 403 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా కోగటం పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 70.14 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 931 మంది ఓటర్లకు గానూ 653 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 21 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

చెన్నూరు మండలంలో 83.31 శాతం పోలింగ్

మండలంలో 83.31 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు వుండగా అందులో 14,818 మంది పురుషులు, 15,977 మంది మహిళలు, 8 మంది థర్డ్ జండర్‌లతో కలిపి మొత్తం 30,803 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 12,419 మంది పురుషులు, 13,238 మంది మహిళలు, నలుగురు థర్డ్ జండర్‌లతో కలిపి మొత్తం 25,661 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని నరసారెడ్డిపల్లె పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 91.78 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 523 మంది ఓటర్లకు గానూ 480 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెన్నూరు (బూత్ నంబర్ 65) పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 66.77 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 641 మంది ఓటర్లకు గానూ 428 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 2 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

వల్లూరు మండలంలో 88.46 శాతం పోలింగ్

మండలంలో 88.46 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 28 పోలింగ్ కేంద్రాలు వుండగా అందులో 11,072 మంది పురుషులు, 11,490 మంది మహిళలతో కలిపి మొత్తం 22,562 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 9,923 మంది పురుషులు, 10,036 మంది మహిళలు కలిపి మొత్తం 19,959 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని గోటూరు పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 92.37 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 603 మంది ఓటర్లకు గానూ 557 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వల్లూరు పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 83.25 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 1176 మంది ఓటర్లకు గానూ 979 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 12 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

వీరపునాయునిపల్లె మండలంలో 87.34 శాతం పోలింగ్

మండలంలో 87.34 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 31 పోలింగ్ కేంద్రాలు వుండగా అందులో 12,223 మంది పురుషులు, 12,938 మంది మహిళలు, 1 థర్డ్ జండర్‌తో కలిపి మొత్తం 25,162 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 10,733 మంది పురుషులు, 11,243 మంది మహిళలు. 1 థర్డ్ జండర్‌తో కలిపి మొత్తం 21,977 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని తలపనూరు పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 93.64 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 456 మంది ఓటర్లకు గానూ 427 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరపునాయునిపల్లె పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 75.97 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 1036 మంది ఓటర్లకు గానూ 787 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 9 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

పెండ్లిమర్రి మండలంలో 87.33 శాతం పోలింగ్

మండలంలో 87.33 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 44 పోలింగ్ కేంద్రాలు వుండగా అందులో 17,847 మంది పురుషులు, 17,882 మంది మహిళలు, నలుగురు థర్డ్ జండర్‌తో కలిపి మొత్తం 35,733 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 15,402 మంది పురుషులు, 15,803 మంది మహిళలు. 1 థర్డ్ జండర్‌తో కలిపి మొత్తం 31,206 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని గంగనపల్లె ఎస్సీ కాలనీ పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 94.51 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 328 మంది ఓటర్లకు గానూ 310 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెండ్లిమర్రి పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 72.03 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 833 మంది ఓటర్లకు గానూ 600 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 14 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

చింతకొమ్మదిన్నె మండలంలో 79.55 శాతం పోలింగ్

మండలంలో 79.55 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో 53 పోలింగ్ కేంద్రాలు వుండగా అందులో 23,959 మంది పురుషులు, 24,746 మంది మహిళలు, నలుగురు థర్డ్ జండర్‌తో కలిపి మొత్తం 48,709 మంది ఓటర్లు వున్నారు. ఇందులో 18,642 మంది పురుషులు, 20,106 మంది మహిళలు. ఇద్దరు థర్డ్ జండర్‌తో కలిపి మొత్తం 38,750 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని గోపాలపురం పోలింగ్ కేంద్రంలో అత్యధికంగా 94.63 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 596 మంది ఓటర్లకు గానూ 564 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పోలింగ్ కేంద్రంలో అత్యల్పంగా 53.22 శాతం పోలింగ్ నమోదైంది. ఈ కేంద్రంలో 451 మంది ఓటర్లకు గానూ 240 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలం మొత్తం మీద 5 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

నేటి నుంచి బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు

కడప కల్చరల్ : కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలను శుక్రవారం నుంచి పలు బ్రహ్మంగారి ఆలయాలలో ఘనంగా నిర్వహించనున్నారు. కడప నగరం పాతకడప విశ్వబ్రాహ్మణ వీధిలోని శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 4 గంటల నుంచి సుప్రభాత సేవ, అనంతరం సర్వదర్శనం ఉంటాయని ఆలయ ధర్మకర్త వీరచంద్రాచారి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం నిర్వహిస్తామని, రాత్రి 9 గంటల నుంచి గ్రామోత్సవం ఉంటుందని తెలిపారు.

– కడప నగరం మున్సిపల్ మైదానంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 18న ఉదయం 5.00 గంటల నుంచి సుప్రభాత సేవ, మూల విరాట్‌లకు పంచామృతాభిషేకం, 7.00 గంటలకు గణపతిపూజ, గురుపూజోత్సవం, 8.00 గంటలకు మహా కలశ స్థాపన తదితరాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12.00 గంటలకు అన్నప్రసాద వితరణ ఉంటుంది. సాయంత్రం 6.00 గంటలకు కుంకుమార్చన, మహానైవేద్యం, రాత్రి 7.00 గంటలకుదీపోత్సవం, పంచ హారతులు నిర్వహిస్తారు. 19న ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, 8 గంటలకు విశ్వగాయత్రిమాత పూజ, పంచబ్రహ్మల కలశ స్థాపన, నవగ్రహ శాంతిపూజ నిర్వహిస్తారు.

9 గంటల నుంచి వాస్తు శాంతిపూజ, 10 గంటలకు మన్యుపాశుపతశ్రీ సుదర్శన హోమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు ఉభయదాతల సత్కార కార్యక్రమం, అనంతరం అన్నదానం నిర్వహిస్తారు.